సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

అంబేడ్కర్‌కు రాజ్యసభ సభ్యుడు బాబూరావు నివాళి



ఆదివారం జైల్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు

సీతంరాజు ఆశలకు 'గండి'

దాబాగార్డెన్స్ : ఇటీవల తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆశలకు సాక్షాత్తు ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 'గండి' కొట్టారు. ఒక విధంగా చెప్పాలంటే విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న గండి బాబ్జీ విజయం సాధించినట్టే. సీతంరాజు సుధాకర్ తెలుగుదేశం పార్టీలో ఎంట్రీ అయినప్పటి నుంచి ఆ పార్టీ దక్షిణ నియోజకవర్గంలో అనేక మంది చోటా మోటా నాయకులు ఇబ్బంది పడుతున్నారు. సాక్షాత్తు గండి బాబ్జీయే కొంత ఆవేదనకు గురయ్యారనేది ఆ పార్టీలోనే చర్చించుకున్నారు. సీతంరాజు ఎంట్రీతో దక్షిణ నియోజకవర్గం టీడీపీలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ప్రతి వార్డులో గండి బాబ్జీ వర్గం.. సీతంరాజు సుధాకర్ వర్గాలుగా విడిపోయారు. ఒకరికొకరి మధ్య పొత్తు ర్లేవ్. సీతంరాజు సుధాకర్ టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి అయిపోతారనే ఆవేదనతో గండి బాబ్జీ వర్గం ఇప్పటి వరకు మీమాంశలో పడింది. తాజాగా పార్టీ అధినేత సీతంరాజు సుధాకర్‌ని విశాఖపట్నం నార్త్ నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించడంతో దక్షిణ టీడీపీ కార్యకర్తలు, చోటా మోటా నాయకులు కేరింతలు కొడతున్నారు.

అయ్యో సీతం..

సీతం ఎలాగైనా విశాఖ దక్షిణ తెలుగుదేశం కోఆర్డినేటర్ కోసం శతవిధాలా ప్రయత్నించారు. అందులో భాగంగా వారం రోజుల కిందట 35వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బల నిరూపణకు దిగారు. అప్పుడే ముసలం మొదలైంది. దక్షిణ నియోజకవర్గ టీడీపీ వార్డు అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా.. సీతం తన అనుచరులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే ఆ పార్టీ అధినేతే సీతంకు గండి కొట్టారు. ఇప్పుడు ఎక్కడ బుర్ర పెట్టుకోవాలో తెలియక సీతం అవస్థలు పడతున్నట్టు తాజా సమాచారం.

ఆలోచింపజేసిన రైతే రాజు నాటిక



రైతే రాజు నాటికలో ఓ సన్నివేశం

మద్దిలపాలెం : విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. హైదరాబాద్‌కు చెందిన కళాంజలి కళాకారులు ప్రదర్శించిన రైతేరాజు నాటికను నేటి సమాజంలో సరిహద్దులో జవాన్లు, పొలాల్లో రైతులు, వీళ్ల లేకపోతే ప్రజల జీవనం ఎంత దారుణంగా ఉంటుందనే చక్కని కథాంశంతో ప్రదర్శించారు. అనంతరం రెండో నాటికగా వెలగలేరుకు చెందిన వెలగలేరు థియేటర్స్ బృందం సభ్యులు నెట్ అనే నాటికను ప్రదర్శించారు. పూర్వం దారి కాచి దోచుకునే దొంగలుంటే.. ఇప్పుడు ఏకంగా అరచేతిలో ఉన్న సెల్ నుంచి సైబర్ నేరాలు జరుగుతున్న తీరును నెట్ అనే నాటికను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు వీఎండీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎస్ఎన్ రాజు, రాంబాబు సహాయం అందించారు. పైడా కృష్ణప్రసాద్, శ్రీవాణి, ఎస్‌కేఎల్ఎం బ్యాంకు చైర్మన్ కొమ్మరెడ్డి రాంబాబు, కె.జి.వేణు, న్యాయ నిర్ణేతలు, ఆచార్యుడు బాబీవర్ధన్ జ్యోతి ప్రజ్వలనతో ఈ ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.

అంబేడ్కర్ స్ఫూర్తి.. జగన్ పాలనా దీప్తి



అంబేడ్కర్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న బొత్స ఝాన్సీ

- 41వ వార్డు ప్రచారంలో రాజ్యాంగ నిర్మాతకు బొత్స ఝాన్సీ, వాసుపల్లి నివాళి
- నాయకులకు అడుగడుగునా జననీరాజనం

కంచరపాలెం : అంబేడ్కర్ ఆశయాలు కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డే రావాలని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం జేఎస్ఎన్‌యూఆర్ఎం కాలనీలో ఆదివారం వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ నేతృత్వంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ వర్ధంతికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఝాన్సీ, వాసుపల్లికి హారతుల పట్టి నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ మరింత సంక్షేమం, అభివృద్ధికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అధికారంలో తీసుకు రావాలన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలతో ముందుకెళ్లే సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఆశీస్సుల వల్ల జననేతకు త్రుటిలో ప్రమాదం తప్పిందన్నారు. కోడిగుడ్ల పూర్ణిమ మాట్లాడుతూ వార్ వన్ సైడ్ అని, ఇక్కడ సుమారు 4 వేల ఓట్ల మెజారిటీ వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, వార్డు నాయకులు వేళంగి జీరావు, కుమార్, శ్రీను, లక్ష్మి, దేవి, ఈశ్వరి, కల్యాణ్, ప్రభాత్, ఆనంద్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



బొత్స ఝాన్సీకి తిలకం దిద్దుతున్న మహిళలు

వాసుపల్లికి పలువురి మద్దతు



ఆర్టీసీ కాంప్లెక్స్ దరి ఫిష్ మార్కెట్‌లో చేపలు విక్రయిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

- దక్షిణం అంటే మత్స్యకారుల అడ్డా..
- పవన్ కల్యాణ్‌పై ధ్వజమెత్తిన వాసుపల్లి

దాబాగార్డెన్స్ : దక్షిణ నియోజకవర్గం అంటే మత్స్యకారుల అడ్డా అని.. పవన్ కల్యాణ్ తెలుసుకోవాలని వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ హితవు పలికారు. ఆర్టీసీ కాంప్లెక్స్ శ్రీపోలమాంబ సూపర్ ఫిష్ మార్కెట్‌ను ఆయన సందర్శించి వర్తకుల మద్దతు కోరారు. చేపలు విక్రయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణంలో మత్స్యకారుడికి ఇవ్వాల్సిన సీటు ఎక్కడో ఉన్న వ్యక్తిని తీసుకొచ్చి ఇక్కడి మత్స్యకారుడైన మూగి శ్రీనివాసరావుని ముంచేసింది నిజం కాదా? అని పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు. బి. రాజుపాత్రుడు, బొడ్డేటి కిషోర్ పాల్గొన్నారు.

వాకర్స్‌తో వాసుపల్లి..

వైఎస్సార్ సెంట్రల్ పార్క్‌లో మార్నింగ్ వాకింగ్ చేస్తున్న వాకర్లతో వాసుపల్లి కాసేపు ముచ్చటించారు. జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. బి. రాజుపాత్రుడు, రామూ మాస్టారు, శరగడం వెంకట్రావు, పార్టీ నాయకులు బొడ్డేటి నీలకంఠం, కర్రి నీలకంఠం పాల్గొన్నారు.



వాకర్స్‌తో ముచ్చటిస్తున్న వాసుపల్లి

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన కొబ్బరితోట స్థానికులు

జగదాంబ : జీవీఎంసీ 39వ వార్డుకు చెందిన 100 మంది టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వాసుపల్లి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం మైనార్టీ అధ్యక్షుడు ముజీబీ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీకే రమేష్, వాసుపల్లి నరేష్, కుమార్, తిక్కాడ రాజు, వాసుపల్లి రాజు, మైలపల్లి నాయుడు, సూరాడ అప్పారావు తదితరులు పార్టీలో చేరారు.



వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరిన ప్రసాద్‌గార్డెన్స్ యువకులు



వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరిన పద్మానగర్, చిలకపేట యువకులు

కొబ్బరితోటలో..

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 34వ వార్డు కొబ్బరితోటకు చెందిన సుమారు వంద మంది స్థానికులు ఆదివారం వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కొబ్బరితోటలో యువజన సేవా సంఘం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వాసుపల్లి, నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ సమక్షంలో స్థానికులు పార్టీలో చేరారు.

35వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డుకు చెందిన వంద మంది టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన యువకులు వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆదివిష్ణురెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన నిరసనలు



అల్లిపురం గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

దాబాగార్డెన్స్ : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గు చేటంటూ ఆదివారం నియోజకవర్గ పరిధి పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు.

దాడి బాధాకరం..

జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి బాధాకరమంటూ 38వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు కోసూరి సురేష్, పెదబాబు, పి. ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ప్రజలందరూ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని, ఇప్పటికైనా ప్రతిపక్ష కూటమి హత్యా రాజకీయాలు మానుకోవాలంటూ నల్ల జెండాలు ధరించి నిరసనలు చేపట్టారు. సత్యానంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మండుటెండలో..

జగన్‌పై దాడిని నిరసిస్తూ మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ నేతృత్వంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మండుటెండలో గాంధీ బొమ్మ వద్ద నిరసన చేపట్టారు. కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. పెంటకోట రాజు, కాండ్రేగుల నాయుడు, సుందరం, కొండా భవానీ, ధోనీ, గంట శ్రీను, శేఖర్, కుమార్, ప్రేమ్, శ్రీను, సత్య తదితరులు పాల్గొన్నారు.

అల్లిపురం గాంధీ బొమ్మ వద్ద..

ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ అల్లిపురం గాంధీబొమ్మ వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరపల్లి రాము, వార్డు నాయకులు ఎం. రమేష్ నేతృత్వంలో భాను, కొల్లి సత్యవతి, కె. లక్ష్మీకాంతం, వి. లక్ష్మి, కె. హేమ, పోలవరపు పావణి, దుర్గాప్రసాద్, జి. రత్నకుమారి, పి. శివ, గురుస్వామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పీవీఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి టాకీస్ పార్టీ కార్యాలయంలో..

జగదాంబ : ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా జీవీఎంసీ 39వ వార్డు మండల అధ్యక్షురాలు కొల్లిసింహాచలం ఆధ్వర్యంలో లక్ష్మీ టాకీస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ వార్డు నాయకులు తదితరుల పాల్గొన్నారు.



38వ వార్డులో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లక్ష్మీటాకీస్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కొల్లి సింహాచలం తదితరులు



గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

సంగీతంతో మానసికోల్లాసం

సీతంపేట: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అక్కయ్యపాలెంలోని స్వరాలయ సింగింగ్ స్టూడియోలో వివిధ జిల్లాలకు చెందిన గాయకులతో 'రాగాల పల్లకి' కలిసి పాడుదాం రా.. కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి రిటైర్డ్ వీసీ ఆచార్య వి.వీరయ్య మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం మనిషికి ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని, స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. పాటలు పాడిన ప్రతి గాయకుడిని అభినందించారు. రచయిత కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ వర్ధమాన గాయకులంతా ఒక చోట చేరి ప్రతిభ చూపడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో ఆదిత్యా ఈవెంట్స్ కూనా అనిల్‌కుమార్, గాయకులు పి.కృష్ణవేణి, రాహుల్‌బాబు, లక్ష్మణ్‌రాజు, గాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి

- అండేడ్కర్‌కు నాయకులు, సంఘ ప్రతినిధుల నివాళి



పెంటవీధిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వాసుపల్లి గణేష్‌కుమార్



పోర్టులో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న అధికారులు



27వ వార్డులో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న సర్వేశ్వరరెడ్డి తదితరులు



అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న మంత్రి శ్యాంప్రసాద్ తదితరులు

దాబాగార్డెన్స్ : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పలువురు నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయనకు నివాళులు అర్పించారు. బడుగుల బతుకులు బాగు చేసేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు.

29వ వార్డు పెంటవీధిలో..

జీవీఎంసీ 29వ వార్డులో మండల అధ్యక్షుడు పీతల వాసు నేతృత్వంలో పెంటవీధి అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెంటవీధి స్కీమ్ బిల్డింగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్, చలపతి, ఇజ్రాయిల్, కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, బుల్లెట్ రవి, బెవర మహేష్, అడపా శివ, డొప్ప సూరి, తమ్మినేని శ్రీను, లక్ష్మి, తుపాకుల రమేష్, కృష్ణానగర్ గ్రామ అధ్యక్షుడు నడుపూరి రాజు, గుమ్మడి చంద్రమౌళి, సారిపల్లి శివశంకర్, కోరాడ సంతోష్, జయంతి, సారిపల్లి రమణేశ్వర్, చలమరెడ్డి చిన్నారావు, మహేష్, సూర్యకళ, మహేశ్వరి, కర్రి చిన్ని తదితరులు పాల్గొన్నారు. 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో వార్డు పరిధి బోర్డు స్కూల్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. బొడ్డేటి ప్రసాద్, రమణ, బోని దేవా తదితరులు పాల్గొన్నారు. చలవతోట అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో రాంబాబు, చెల్లూరి బుజ్జి, ఈశ్వరరావు, త్రినాథరావు, శివాజీ, శేఖర్, అనిల్‌కుమార్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. 30వ వార్డు తాడివీధిలో కేవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి, వైఎస్సార్ సీపీ జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోన శంకర్ నేతృత్వంలో అంబేడ్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఏవైఏ క్లబ్ గౌరవ అధ్యక్షుడు డి. భూపతిరావు పాల్గొన్నారు. కోన ప్రకాష్, సబ్బవరపు శ్రీను, రమేష్, కోన దాసు, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రినాయుడు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏయూ పొలిటికల్ విభాగం ప్రొఫెసర్ జి. వీర్రాజు, కళాశాల పొలిటికల్ విభాగాధిపతి కెప్టెన్ జె. రామారావు, అకడమిక్ డీన్ శంకర్ నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



33వ వార్డులో అంబేడ్కర్‌కు కర్రి నీలకంఠం తదితరుల నివాళి

ప్రకృతి చికిత్సాలయం ఆవరణలో..

మహారాణిపేట : మహారాణిపేట బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ హాజరై రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్. శ్రీలక్ష్మి, రూపాకుల రవికుమార్, అత్తిలి శంకరరావు, దేవర చంద్రశేఖరరావు, చొక్కాకుల రాంబాబు, టి.గిరిజ, సీహెచ్ రాజబాబు, శ్రీను, సుశీల, లక్ష్మి, బంగారమ్మ, క్షీరాబ్ధి, దుతి, లలిత, మహంతి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు ట్రస్ట్‌లో..

కంచరపాలెం : విశాఖ పోర్టు ట్రస్టు ఎస్సీ, ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. జ్ఞానాపురం కాన్వెంట్ కూడలిలో జరిగిన వేడుకల్లో పోర్టు ఉన్నతాధికారులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, పోర్టు ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు.

ఏవీఎన్ కాలేజీ వద్ద..

మహారాణిపేట : జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు ఆధ్వర్యంలో ఏవీఎన్ కాలేజీ దగ్గరున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవికుమార్, ఒ. ఆల్బర్ట్, చొక్కాకుల రాంబాబు, అత్తిలి శంకరరావు, రామ్‌కుమార్, సీహెచ్ రాజబాబు, దేవర చంద్రశేఖరరావు, శ్రీను, తులసీరామ్, సుశీల, లక్ష్మి, మున్నా, పి.మణీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డులో వార్డు ఇన్‌చార్జి అపలన కనకరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కనకరెడ్డి అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద సంస్థలో..

జగదాంబ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని జీవీఎంసీ 39వ వార్డులో గల స్వామి వివేకానంద సంస్థలో నిర్వహించారు. డాక్టర్ జహీర్ అహ్మద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంస్థ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

27వ వార్డులో..

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డు అశోక్‌నగర్‌లో వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంటరానితనం నిర్మూలనకు అంబేడ్కర్ ప్రయత్నించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రెల్లివీధిలో..

మహారాణిపేట : ఏవీఎన్ కాలేజీ దరి రెల్లి వీధి ప్రాంతంలో అంబేడ్కర్ వైఎస్సార్‌సిపి దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించారు. అనంతరం పేద పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు పెంటపల్లి సత్యనారాయణ, ప్రెసిడెంట్ ఎస్. కల్యాణ్‌ముని, తిరుమలరావు, మధుసూదన్‌రావు, అడ్మాస్‌గ్యారి, శ్రీనివాసరావు, కస్తూరి వెంకట్రావు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల కార్యాలయంలో..

దాబాగార్డెన్స్ : మానవ హక్కుల కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి ఆదివారం జరిగింది. హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్, ఎస్వీ రమణ, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



కేవీఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పీవీఎన్ మాధవ్



రెల్లివీధిలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్



పండావీధిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కనకరెడ్డి



ఏవీఎన్ కాలేజీ దగ్గరున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్ తదితరులు